# శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

## అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ

## తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

## 03-09-2026 నుండి 09-09-2026

**గత మూడు రోజులుగా వాతావరణం**

గత మూడు రోజులుగా తెలంగాణ ప్రాంతంలో మబ్బులతో కూడిన వాతావరణం కొనసాగింది. గరిష్ట ఉష్ణోగ్రత 27 డిగ్రీల సెల్సియస్ మరియు కనిష్ట ఉష్ణోగ్రత 21 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. ఈ మూడు రోజుల్లో కొన్నిప్రాంతాల్లో ఎటువంటి వర్షపాతం నమోదు కాలేదు. కానీ అక్కడక్కడా చిరుజల్లులతో కూడిన అతి స్వల్ప వర్షాలు కురిసాయి.

**రాబోయే ఐదు రోజుల వాతావరణ సూచన**

రాబోయే ఐదు రోజుల్లో తెలంగాణలో సెప్టెంబరు 5–9 తేదీలలో మబ్బులతో కూడిన వాతావరణం కొనసాగుతుంది. సెప్టెంబరు 5న వర్షపాతం లేకపోగా, సెప్టెంబరు 6–9 తేదీలలో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు నమోదయ్యే సూచన ఉంది.

- సగటు గరిష్ట ఉష్ణోగ్రతలు - 28°C నుండి 30°C
- సగటు కనిష్ట ఉష్ణోగ్రతలు - 21°C నుండి 25°C
- సగటు వర్షపాతం - 0.8 మి.మీ.

**మొదటి రోజు (02/09/2026 08:30 గంటల నుండి 03/09/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

**రెండవ రోజు (03/09/2026 08:30 గంటల నుండి 04/09/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

**మూడవ రోజు (04/09/2026 08:30 గంటల నుండి 05/09/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

**నాలుగవ రోజు (05/09/2026 08:30 గంటల నుండి 06/09/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

**ఐదవ రోజు (06/09/2026 08:30 గంటల నుండి 07/09/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

కూరగాయలు

- వాతావరణంలో అధిక ఉష్ణోగ్రతల ముందస్తు సూచన ఉన్నందున కూరగాయ పంటలలో పూత రాలిపోయే అవకాశం ఉంది. అందువలన పూత దశలో ఉన్న పంటలకు అధిక నత్రజని ఎరువులను వేయకూడదు. నీటిలో కరిగే ఎరువులైనటు వంటి 13.0.45 @5 గ్రా./లీ. ను పూత దశలో ఒకసారి, అవసరమయితే 15 రోజుల తర్వాత మరోసారి పిచికారి చేసుకోవాలి.
- తీగజాతి కూరగాయ పంటల్లో పండు ఈగ ఉధృతి వచ్చే అవకాశం ఉంది. ఈగ సోకిన మరియు రాలిపోయిన కాయలను సేకరించి నాశనం చేయాలి. పండు ఈగ నియంత్రణకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను హెక్టారుకు సుమారు 10 చొప్పున ఏర్పాటు చేయాలి.
- ప్రస్తుత వాతావరణం పరిస్థితులు తేలికపాటి తెల్లదోమ, పేనుబంక, తామర పురుగులు మరియు పచ్చదోమల ఉధృతికి అనుకూలంగా ఉన్నాయి. కావున పర్యవేక్షణ కోసం ఎకరాకు 20 పసుపు రంగు మరియు 20 నీలం రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉంటే ఇమిడాక్లోప్రిడ్ 17.8 ఎస్.ఎల్.ను లీటరు నీటికి 0.3 మి.లీ. చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలి.
- టమాటా మరియు మిరప పంటల్లో కాయతొలిచే పురుగులను తరచుగా గమనించాలి. పురుగు సోకిన కాయలను సేకరించి నాశనం చేయాలి. పురుగు ఉధృతి పెరిగినప్పుడు ఎమామెక్టిన్ బెంజోయేట్ 5 శాతం ఎస్.జి.ను లీటరు నీటికి 0.4 గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేయాలి.
- వర్ష సూచన ఉన్నందున వర్షానికి ముందు పురుగుమందులు లేదా శిలీంద్రనాశక మందులను పిచికారీ చేయకూడదు.
- మిరప (నారుమడిలో నారుకుళ్ళు తెగులు నిర్వహణ – తక్కువ వర్షపాత పరిస్థితులలో నిర్వహణ పద్ధతి)
  - పొడి వాతావరణ పరిస్థితుల్లో, నర్సరీలో తేలికపాటి మరియు తరచుగా నీరు అందించి నేల తేమను నిలుపుకోవాలి. వరిగడ్డి లేదా ఇతర సేంద్రీయ మల్చింగ్ ఉపయోగించి తేమను సంరక్షించాలి. అధిక ఉష్ణోగ్రతల సమయంలో 50% షేడ్ నెట్ ఏర్పాటు చేసి మొక్కలను వేడి ఒత్తిడి నుంచి రక్షించి మంచి మొక్కల పెరుగుదలను సాధించాలి.

పండ్లు

- మామిడి
  - ఆకుగూడు కట్టే పురుగుల గూళ్లను వెదురు కర్రలతో దులిపి, క్లోరిపైరిఫాస్ @ 2 మి.లీ./లీ. లేదా ఎసిఫేట్ @ 1.5 గ్రా./లీ. పిచికారీ చేయాలి.
  - కాండం తొలుచు పురుగు ఉన్నట్లయితే, గట్టి ఇనుప తీగను కాండం లోపలికి చొప్పించి బయటికి లాగి చంపివేసి, రంధ్రాలలో క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. మందును 1 మి.లీ. నీటికి కలిపిన ద్రావణాన్ని లేదా పెట్రోలు లేదా అల్యూమినియం ఫాస్ఫైడ్ బిళ్లలను వేసి, బంకమట్టితో మూయాలి.

- జామ - టీ దోమ మరియు గజ్జితెగులు యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను, ఎండుపుల్లలను సేకరించి నాశనం చేయాలి మరియు తరువాత ల్యామ్డాసైహలోథ్రిన్ @ 0.5-1.0 మి.లీ/లీటరు + (కార్బెండజిమ్ + మాంకోజెబ్)@ 2 గ్రా/లీ చొప్పున పిచికారీ చేయాలి.
- నిమ్మ మరియు బత్తాయి - నిమ్మ మరియు బత్తాయిలో లీఫ్ మైనర్‌ను నియంత్రించడానికి, ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- నేరేడు - చెట్ల చుట్టూ నీరు నిల్వకుండా ఉండేందుకు తేలికపాటి నీటితడులు ఇవ్వాలి. అధిక తేమ ఉన్న సమయంలో తోటలను తరచూ పరిశీలించి పురుగులు, తెగుళ్లను గుర్తించాలి. సిఫార్సు చేసిన ఎరువులు మరియు మొక్కల సంరక్షణ చర్యలను వర్షాల మధ్య వచ్చే పొడి రోజుల్లో చేపట్టాలి. భారీ వర్షాలు లేదా బలమైన గాలుల వల్ల దెబ్బతిన్న కొమ్మలను కత్తిరించి తొలగించాలి. దీంతో వ్యాధుల వ్యాప్తి తగ్గుతుంది.

ఔషధ మరియు సుగంధ మొక్కలు

- పసుపు మరియు అల్లం
  - పసుపు మరియు అల్లం పంటలో 1 నుండి 2 శాతం ఆకుమచ్చ లేదా తాటాకుమచ్చ తెగులు కనపడగానే కార్బెండజిమ్ + మాంకోజెబ్ 2.0 గ్రా./లీటరుకు లేదా అజోక్సీస్ట్రోబిన్ + టెబ్యుకోనజోల్ 2.0 గ్రా./లీటరుకు లేదా ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ + టెబ్యుకోనజోల్ 1.0 గ్రా./లీటరుకు ఉండే విధంగా ఆకుల మీద పిచికారీ చేసుకోవాలి. స్టిక్కర్ లేదా సబ్బు ద్రావణాన్ని స్ప్రే మందుతో కలిపి పిచికారీ చేయడం ద్వారా తెగులు మందు ఆకుల మీద జారిపోకుండా ఉండి, సమర్థవంతంగా పనిచేస్తుంది.
- ఆయిల్ పామ్
  - వర్షాకాలంలో ముందు జాగ్రత్త చర్యగా మొవ్వు కుళ్ళు మరియు గెలకుళ్ళు నివారణకు ప్రొపికోనాజోల్ + డైఫెనోకోనాజోల్ @ 1 మి.లీ./లీటర్ లేదా కార్బెండాజిమ్ + మాంకోజెబ్ @ 3 గ్రా./లీటర్ + స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ @ 2 గ్రా./లీటర్ మిశ్రమంతో ద్రావణాన్ని తయారు చేసి, మొక్క మొవ్వ భాగం, గెలల మీద మరియు పాదు భాగంలో తడిచేలాగా పిచికారి చెయ్యాలి.
  - గానోడెర్మా తెగులు సోకిన ఆయిల్ పామ్ మొక్కలకు ఈ క్రింది పద్ధతులలో చికిత్స చేయాలి: ప్రొపికోనజోల్ (ఒక్కో ఆయిల్ పామ్ మొక్కకు 40 లీటర్ల నీటిలో 80 మి.లీ. మందు కలిపి) తో నేలను తడపడం, పైరాక్లోస్ట్రోబిన్ + టెబుకోనజోల్ (100 మి.లీ. నీటిలో 10 మి.లీ.) తో కాండానికి ఇంజెక్షన్ చేయడం, మరియు కాండంపై ఉన్న గానోడెర్మా కండెలను తొలగించి ఆ తరువాత కార్బెండాజిమ్ + మాంకోజెబ్ (1 లీటరు నీటిలో 10 గ్రాములు) పేస్టులా పూయాలి.
  - సంచి పురుగు, ఆకు సాలెపురుగు మరియు గొంగళి పురుగుల నివారణకు, లాంబ్డా సైహలోథ్రిన్‌ను లీటరు నీటికి 1 మి.లీ. చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

పూలు

- చామంతి - ప్రస్తుతం మొక్కలు శాఖీయ వృద్ధి దశలో ఉంటాయి. పార్శ్వ కొమ్మలు బాగా వచ్చి, ఎక్కువ పూలు పూయడానికి సకాలంలో పించింగ్ (చిగుర్లు తుంచడం) చేయాలి. అధిక తేమ, ఉష్ణోగ్రతల వల్ల వేరు కుళ్ళిపోవడం, ఆకు మచ్చ తెగుళ్లు ఆశించే అవకాశం ఉంటుంది. నీరు నిలవకుండా చూసుకోవాలి. నివారణకు లీటరు నీటికి 2 గ్రాముల సాఫ్ కలిపి కలిపి పిచికారీ చేయాలి. పేనుబంక నివారణకు ఫిప్రోనిల్ (లీటరు నీటికి 2 మి.లీ) వాడాలి.
- బంతి - తొలి వర్షాకాలంలో నాటిన పంట ప్రస్తుతం మొగ్గ దశలో లేదా పూత దశలో ఉంటుంది. ఈదురుగాలులకు మొక్కలు పడిపోకుండా మట్టిని ఎగదోయాలి. అధిక తేమ వల్ల కాండం కుళ్ళు తెగులు రావచ్చు. దీనిని నివారణకు గాను నేలలో కాపర్ ఆక్సిక్లోరైడ్ (లీటరు నీటికి 3 గ్రాములు) ద్రావణాన్ని పాదుల్లో పోయాలి.